Telugu Bhakti Pages

www.telugubhakti.com

Printer friendly version

Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.

Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

శ్రీమద్భగవద్గీత

ఓం శ్రీపరమాత్మనే నమః

అథ ఏకాదశోఽధ్యాయః - విశ్వరూపదర్శన యోగః

అర్జున ఉవాచ

1 మదనుగ్రహాయ పరమం గుహ్యమధ్యాత్మసంజ్ఞితమ్ ।
యత్త్వయోక్తం వచస్తేన మోహోఽయం విగతో మమ ॥

మదనుగ్రహాయ-పరమం-గుహ్యం-అధ్యాత్మసంజ్ఞితం

యత్-త్వయా- ఉక్తం-వచః-తేన-మోహః-అయం-విగతః-మమ

మదనుగ్రహాయ-నన్ను అనుగ్రహించుటకొరకు, త్వయా-నీచేతను, పరమం = ఉత్కృష్టమైన, గుహ్యం= రహస్యమైన, అధ్యాత్మసంజ్ఞితం= అధ్యాత్మమైనది యును, యత్ = ఏ, వచః= వాక్యము, ఉక్తం= చెప్పబడినదో, తేన=దానిచేత, మమ= నాయొక్క, అయం= ఈ, మోహః= మోహము, విగతః= పోయినది.

అర్జునుడు పలికెను - ఓ కృష్ణా! నన్ను అనుగ్రహింపదలచి అతిరహస్యమైన ఆధ్యాత్మికవిషయములను ఉపదేశించితివి. దానివలన నా మోహము పోయినది.

2 భవాప్యయౌ హి భూతానాం శ్రుతౌ విస్తరశో మయా ।

త్వత్తః కమలపత్రాక్ష మాహాత్మ్యమపి చావ్యయమ్ ॥

భవాప్యయౌ-హి-భూతానాం-శ్రుతౌ-విస్తరశః-మయా

త్వత్తః-కమలపత్రాక్ష-మాహాత్మ్యం-అపి-చ-అవ్యయం

కమలపత్రాక్ష=శ్రీకృష్ణా, త్వత్తః= నీవలన, భూతానాం= భూతములయొక్క, భవాప్యయౌ= ఉత్పత్తినాశములు, తే=నీయొక్క, అవ్యయం= నాశరహితమైన, మాహాత్మ్యం అపి చ= మహాత్మ్యముగూడ, విస్తరశః= విస్తారముగా, మయా= నాచేత, శ్రుతౌ హి= వినబడినవి గదా.

ఓ కమలపత్రాక్షా ! ఓ కృష్ణా ! సమస్తప్రాణుల ఉత్పత్తి ప్రళయములనుగూర్చి సవిస్తరముగా వింటిని. అట్లే శాశ్వతమైన నీ మహత్వమును గూర్చియు వింటిని.

3 ఏవమేతద్యథాత్థ త్వమ్ ఆత్మానం పరమేశ్వర ।

ద్రష్టుమిచ్ఛామి తే రూపమ్ ఐశ్వరం పురుషోత్తమ ॥

ఏవం- ఏతత్-యథా- ఆత్థ-త్వం- ఆత్మానం-పరమేశ్వర

ద్రష్టుం- ఇచ్ఛామి-తే-రూపం- ఐశ్వరం-పురుషోత్తమ

పరమేశ్వర=కృష్ణా, ఆత్మానం= నిన్నుగురించి, యథా= ఏ ప్రకారముగ, త్వం= నీవు, ఆత్థ= చెప్పితివో, ఏవం ఏతత్= ఇదంతయును, పురుషోత్తమ = కృష్ణా, తే = నీయొక్క, ఐశ్వరం= ఈశ్వరసంబంధమైన, రూపం= రూపమును, ద్రష్టుం= చూచుటకు, ఇచ్ఛామి = కోరుచున్నాను.

ఓ పరమేశ్వరా ! నిన్ను గురించి నీవు చెప్పినదంతయు సత్యమే. అందుసందేహమునకు తావులేదు. కాని ఓ పురుషోత్తమా ! జ్ఞాన, ఐశ్వర్య, శక్తి, బల,

వీర్య, తేజోమహితమైన నీ షడ్గుణైశ్వర్య సంపన్న రూపమును ప్రత్యక్షముగా నేనిపుడు చూడదలుచుచున్నాను.

4 మన్యసే యది తచ్ఛక్యం మయా ద్రష్టుమితి ప్రభో ।

యోగేశ్వర తతో మే త్వం దర్శయాత్మానమవ్యయమ్ ॥

మన్యసే-యది-తత్-శక్యం-మయా-ద్రష్టుం- ఇతి-ప్రభో

యోగేశ్వర-తతః-మే-త్వం-దర్శయ- ఆత్మానం- అవ్యయం

ప్రభో=ప్రభూ, మయా= నాచేత, తత్= ఆ స్వరూపము, ద్రష్టుం= గాంచుటకు, శక్యం ఇతి = సాధ్యమని, మన్యసే యది= తలచెదవేని, యోగేశ్వర = యోగేశ్వరుడా, తతః= అటుపిమ్మట, త్వం= నీవు, మే=నాకొరకు, అవ్యయం= నిత్యమైన, ఆత్మానం= ఆత్మస్వరూపమును, దర్శయ= చూపుము.

ఓ యోగేశ్వరా ! ఓ ప్రభూ ! నీ దివ్య రూపమును చూచుటకు నన్ను అర్హునిగా నీవు భావించినచో శాశ్వతమైన నీ విశ్వస్వరూపమును నాకు చూపుము.

శ్రీభగవాన్ ఉవాచ

5 పశ్య మే పార్థ రూపాణి శతశోఽథ సహస్రశః ।

నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ ॥

పశ్య-మే-పార్థ-రూపాణి-శతశః-అథ-సహస్రశః

నానావిధాని-దివ్యాని-నానావర్ణాకృతీని-చ

పార్థ=అర్జునా, మే= నాయొక్క, నానావిధాని= అనేకవిధములైనవియు, నానావర్ణాకృతీని= అనేకవిధములైన రంగులు, రూపములు గలవియు, దివ్యాని చ = దివ్యములైనట్టివియు, శతశః= వందలకొలదియును, అథ = ఇంకను, సహస్రశః= వేలకొలదియును అగు, రూపాణి=రూపములను, పశ్య= చూడుము.

శ్రీభగవానుడు పలికెను - ఓ అర్జునా! అసంఖ్యాకములైన బహువిధములైన, పెక్కువర్ణములు, ఆకృతులు గల నా రూపములను గాంచుము.

6 పశ్యాదిత్యాన్ వసూన్ రుద్రాన్ అశ్వినౌ మరుతస్తథా ।

బహూన్యదృష్టపూర్వాణి పశ్యాశ్చర్యాణి భారత ॥

పశ్య- ఆదిత్యాన్-వసూన్-రుద్రాన్-అశ్వినౌ-మరుతః-తథా

బహూని-అదృష్టపూర్వాణి-పశ్య- ఆశ్చర్యాణి-భారత

భారత=అర్జునా, ఆదిత్యాన్= ఆదిత్యులను, వసూన్= వసువులను, రుద్రాన్= రుద్రులను, అశ్వినౌ =అశ్వినీదేవతలను, మరుతః= మరుత్తులను, పశ్య= చూడుము, తథా= అటులే, అదృష్టపూర్వాణి = ఇంతవరకు చూడబడనట్టివియును, బహూని=అనేకములైన, ఆశ్చర్యాణి= ఆశ్చర్యములను, పశ్య= చూడుము.

ఓ అర్జునా ! ద్వాదశాదిత్యులను, అష్టవసువులను, ఏకాదశరుద్రులను, అశ్వినీ కుమారులను, మరుద్గణములను నాయందు చూడుము. అంతేగాక ఇంకను మునుపెన్నడును చూచి యెరుగని అనేకములైన అద్భుతములను చూడుము.

7 ఇహైకస్థం జగత్ కృత్స్నం పశ్యాద్య సచరాచరమ్ ।

మమ దేహే గుడాకేశ యచ్చాన్యద్ద్రష్టుమిచ్ఛసి ॥

ఇహ- ఏకస్థం- జగత్- కృత్స్నం-పశ్య-అద్య-సచరాచరం

మమ-దేహే-గుడాకేశ-యత్-చ-అన్యత్-ద్రష్టుం- ఇచ్ఛసి

గుడాకేశ= అర్జునా, యత్ = ఏ, అన్యత్= ఇతరమ్మైన దానిని, ద్రష్టుం= చూచుటకు, ఇచ్ఛసి చ = కోరుచున్నావో, సచరాచరం= చరాచర స్వరూపమ్మైన, కృత్స్నం= సమస్తమ్మైన, జగత్= జగత్తును, అద్య = ఇప్పుడు, మమ= నాయొక్క, ఇహ = ఈ దేహే = దేహమునందు, ఏకస్థం= ఏకప్రదేశమునందున్న దానిని, పశ్య = చూడుము.

ఓ అర్జునా ! నా ఈ రూపమునందు ఒకేచోట స్థితమై యున్న సమస్తచరాచర జగత్తును చూడుము. అంతేగాక ఇంకను నీవు చూడదలచు కొనిన వాటినన్నింటినీ నా శరీరమునందు ఒకే చోట దర్శింపుము.

8 న తు మాం శక్యసే ద్రష్టుమ్ అనేనైవ స్వచక్షుషా ।

దివ్యం దదామి తే చక్షుః పశ్య మే యోగమైశ్వరమ్ ॥

న-తు-మాం-శక్యసే-ద్రష్టుం-అనేన- ఏవ- స్వచక్షుషా

దివ్యం-దదామి-తే-చక్షుః-పశ్య-మే-యోగం- ఐశ్వరం

మాం=నన్ను, అనేన= ఈ, స్వచక్షుషా ఏవ = నీ కన్నులచేతనే, ద్రష్టుం= చూచుటకు, న శక్యసే తు = సాధ్యపడదు, తే= నీకొరకు, దివ్యం= దివ్యమైన, చక్షుః= దృష్టిని, దదామి= ఇచ్చుచున్నాను, మే = నాయొక్క, ఐశ్వరం= దివ్యమైన, యోగం = యోగమును, పశ్య= చూడుము.

చర్మ చక్షువులతో నా ఈ రూపమును నీవు నిస్సందేహముగా చూడజాలవు. కనుక నీకు దివ్య దృష్టిని ప్రసాదించుచున్నాను. ఈ దివ్యదృష్టితో నా ఈశ్వరీయ యోగశక్తిని దర్శింపుము.

సంజయ ఉవాచ

9 ఏవముక్త్వా తతో రాజన్ మహాయోగేశ్వరో హరిః ।

దర్శయామాస పార్థాయ పరమం రూపమైశ్వరమ్ ॥

ఏవం- ఉక్త్వా- తతః-రాజన్-మహాయోగేశ్వరః-హరిః

దర్శయామాస- పార్థాయ-పరమం- రూపం- ఐశ్వర్యం

రాజన్=రాజా, ఏవం = ఈ విధముగ, ఉక్త్వా= పలికి, తతః= ఆ తరువాత, మహాయోగేశ్వరః= గొప్ప యోగేశ్వరుడైన, హరిః= శ్రీహరి, పరమం= ఉత్తమమైన,

ఐశ్వరం= ఈశ్వర సంబంధమైన, రూపం= విశ్వరూపమును, పార్థాయ= పార్థునికొరకు, దర్శయామాస= చూపెను.

సంజయుడు పలికెను - ఓ రాజా ! మహాయోగేశ్వరుడును, పాపములను హరించువాడును ఐన భగవానుడు ఈ విధముగా పలికి, అనంతరము షడ్గుణైశ్వర్య సంపన్నమైన తన విశ్వరూపమును అర్జునునకు చూపెను.

10 అనేకవక్త్రనయనమ్ అనేకాద్భుతదర్శనమ్ ।

అనేకదివ్యాభరణం దివ్యానేకోద్యతాయుధమ్ ॥

అనేకవక్త్రనయనం-అనేకాద్భుతదర్శనం

అనేకదివ్యాభరణం-దివ్యానేకోద్యతాయుధం

అనేకవక్త్రనయనం=అనేకమైన ముఖములు కన్నులు గలదియును, అనేకాద్భుత దర్శనం= అనేకములైన అద్భుతదర్శనములు గలదియు, అనేకదివ్యాభరణం= అనేకములైన దివ్య ఆభరణములు గలదియు, దివ్యానేకోద్యతాయుధం= దివ్యములు, అనేకములునైన ఎత్తబడిన ఆయుధములు గలదియు.

11 దివ్యమాల్యాంబరధరం దివ్యగంధానులేపనమ్ ।

సర్వాశ్చర్యమయం దేవమ్ అనంతం విశ్వతోముఖమ్ ॥

దివ్యమాల్యాంబరధరం-దివ్యగంధానులేపనం

సర్వాశ్చర్యమయం-దేవం-అనంతం- విశ్వతోముఖం

దివ్యమాల్యాంబరధరం= దివ్యములైన హారములు, వస్త్రములు గలదియు, దివ్యగంధానులేపనం= దివ్యమైన గంధపులేపనము గలదియు, సర్వాశ్చర్యమయం = సర్వములైన ఆశ్చర్యములతో నిండినదియు, అనంతం= అనంతమైనదియు, విశ్వతోముఖం= అంతటను ముఖములు గలదియు, దేవం= స్వయం

ప్రకాశమానమునైనది.   అర్జునుడు చూచిన ఆ పరమేశ్వరుని విశ్వ రూపమునందలి ముఖములు అనంతములు - నేత్రములు అసంఖ్యాకములు. అందలి దృశ్యములు అద్భుతములైనవి. ఆ రూపము అనేకదివ్యాభరణశోభితము. ఆ పరమేశ్వరుడు పెక్కు దివ్యాస్త్రములను చేపట్టియుండెను. దివ్యములగు మాలలను, వస్త్రములను ధరించియుండెను. ఆ దివ్యశరీరము నుండి దివ్యచందనపరి మళములు దశదిశల గుబాళించు చుండెను. ఆ విశ్వరూపమును అర్జునుడు దర్శించెను.

12 దివి సూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా ।

యది భాః సదృశీ సా స్యాత్ భాసస్తస్య మహాత్మనః ॥

దివి-సూర్యసహస్రస్య-భవేత్-యుగపత్- ఉత్థితా

యది-భాః-సదృశీ-సా-స్యాత్-భాసః-తస్య-మహాత్మనః

దివి= ఆకాశమునందు, సూర్యసహస్రస్య = వేలకొలది సూర్యులయొక్క, యుగపదుత్థితా = ఏకకాలమందు కదిలిన, భాః= కాంతి, భవేత్ యది= సంభవించెనేని, సా= ఆ కాంతి, తస్య= ఆ, మహాత్మనః= మహాత్మునియొక్క, భాసః=కాంతికి, సదృశీ= సమానమైనది, స్యాత్= అగును.

ఆకాశమున వేలకొలది సూర్యులు ఒక్కుమ్మడిగా ఉదయించినచోవచ్చు కాంతి పుంజములును ఆ విరాట్ - రూపతేజస్సులకుసాటిరావు.

13 తత్రైకస్థం జగత్ కృత్స్నం ప్రవిభక్తమనేకధా ।

అపశ్యద్దేవదేవస్య శరీరే పాండవస్తదా ॥

తత్ర- ఏకస్థం-జగత్-కృత్స్నం- ప్రవిభక్తం-అనేకధా

అపశ్యత్-దేవదేవస్య- శరీరే-పాండవః-తదా

తదా=అప్పుడు, పాండవః= అర్జునుడు, అనేకధా= అనేకవిధములుగ, ప్రవిభక్తం= విభజింపబడియున్న, జగత్= జగత్తును, కృత్స్నం= సర్వమును, దేవదేవస్య= దేవదేవుని యొక్క, తత్ర = ఆ, శరీరే= దేహమునందు, ఏకస్థం= ఒక్కచోట నున్నదానిగ, అపశ్యత్ = చూచెను.

ఆ సమయమున అర్జునుడు ఆ దేవాదిదేవుని శరీరమునందు అసంఖ్యాకములైన వివిధబ్రహ్మాండములు వేర్వేరుగా ఒకేచోట ఉన్నదానినిగా దర్శించెను.

14 తతః స విస్మయావిష్టో హృష్టరోమా ధనంజయః ।

ప్రణమ్య శిరసా దేవం కృతాంజలిరభాషత ॥

తతః-సః-విస్మయావిష్టః-హృష్టరోమా-ధనంజయః

ప్రణమ్య-శిరసా-దేవం-కృతాంజలిః-అభాషత

తతః=తరువాత, సః = ఆ, ధనంజయః= అర్జునుడు, విస్మయావిష్టః= విస్మయయుక్తుడై, హృష్టరోమా= పులకాంకితుడునై, దేవం = దేవుని గూర్చి, శిరసా= శిరస్సుచేత, ప్రణమ్య = నమస్కరించి, కృతాంజలిః= అంజలి ఘటించి, అభాషత = పలికెను.

అద్భుతమైన ఆ పరమాత్ముని విశ్వరూపమును జూచి, అర్జునుడు ఆశ్చర్యచకితుడై పులకాంకితుడై. తేజోమయమైన ఆ విరాట్ రూపమునకు శిరస్సువంచి చేతులు జోడించి నమస్కరించుచు ఇట్లనెను.

అర్జున ఉవాచ

15 పశ్యామి దేవాంస్తవ దేవ దేహే

సర్వాంస్తథా భూతవిశేషసంఘాన్ ।

బ్రహ్మాణమీశం కమలాసనస్థమ్

ఋషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్ ॥

పశ్యామి-దేవాన్-తవ-దేహే-సర్వాన్-తథా-భూతవిశేషసంఘాన్

బ్రహ్మాణం- ఈశం-కమలాసనస్థం- ఋషీన్-చ-సర్వాన్- ఉరగాన్-చ-దివ్యాన్

దేవాన్=దేవా, తవ =నీయొక్క, దేహే = దేహమునందు, సర్వాన్= సమస్తమైన, దేవాన్=దేవతలను, తథా= అటులే, భూతవిశేష సంఘాన్= చరాచర భూతసమూహములను, ఈశం= ఈశుడు, కలాసనస్థం= పద్మాసనము నందున్నవాడునైన, బ్రహ్మాణం= బ్రహ్మను, సర్వాన్= సమస్తములైన, ఋషీన్ చ = ఋషులను, దివ్యాన్ = దివ్యములైన, ఉరగాన్ చ = ఉరగములను, పశ్యామి = చూచుచున్నాను.

అర్జునుడు పలికెను - ఓ దేవాదిదేవా ! నీ విరాట్ - రూపమునందు సకల దేవతలను, నానావిధప్రాణికోటిని, కమలాసనుడైన బ్రహ్మను, మహాదేవుడైన శంకరుని, సమస్త ఋషులను, దివ్యసర్పములను గాంచుచున్నాను.

16 అనేకబాహూదరవక్త్రనేత్రం

పశ్యామి త్వాం సర్వతోఽనంతరూపమ్ ।

నాంతం న మధ్యం న పునస్తవాదిం

పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప ॥

అనేక బాహూదరవక్త్రనేత్రం-పశ్యామి-త్వాం-సర్వతః-అనంతరూపం

న-అంతం-న-మధ్యం-న-పునః-తవ- ఆదిం-పశ్యామి-విశ్వేశ్వర -విశ్వరూప

విశ్వేశ్వర= విశ్వేశ్వరుడా, విశ్వరూప = విశ్వరూపుడా,అనేక బాహూదరవక్త్రనేత్రం= అనేకములైన బాహువులు, పొట్టలు, ముఖములు, నేత్రములు కలిగియున్న, సర్వతః= అన్నిచోట్ల, అనంతరూపం= అనంతరూపములు గల, త్వాం= నిన్ను, పశ్యామి= చూచుచున్నాను, పునః= మరియు, తవ=నీయొక్క, ఆదిం= మొదలును, న పశ్యామి =

చూడజాలకున్నాను, అంతం= అంతమును, న = చూడజాలకున్నాను, మధ్యం= మధ్యమును, న = చూడజాలకున్నాను.

ఓ విశ్వేశ్వరా ! విశ్వరూపా ! నీ బాహువులు, ఉదరములు, ముఖములు, నేత్రములు, అసంఖ్యాకములు. నీ అనంతరూపము సర్వతోముఖముగ విలసిల్లుచున్నది. నీవు అదిమధ్యాంత రహితుడవు. మహత్త్వపూర్ణమైన నీ దివ్యరూపమునకు ఆది మధ్యాంతములు గోచరింపకున్నవి.

17 కిరీటినం గదినం చక్రిణం చ

తేజోరాశిం సర్వతో దీప్తిమంతమ్ ।

పశ్యామి త్వాం దుర్నిరీక్ష్యం సమంతాత్

దీప్తానలార్కద్యుతిమప్రమేయమ్ ॥

కిరీటినం-గదినం-చక్రిణం-చ-తేజోరాశిం-సర్వతః-దీప్తిమంతం

పశ్యామి-త్వాం-దుర్నిరీక్ష్యం-సమంతాత్-దీప్తానలార్కద్యుతిం- అప్రమేయం

కిరీటినం=కిరీటము గలవానినిగ, గదినం= గదాధరునిగ, చక్రిణం చ = చక్రధరునిగ, సర్వతః= అంతటను, దీప్తిమంతం= ప్రకాశించుచున్న వానినిగ, తేజోరాశిం= తేజోరాశివిగ, దుర్నిరీక్ష్యం= చూడశక్యము కాని వానినిగ, దీప్తానలార్క ద్యుతిం=ప్రజ్వలించెడి అగ్ని సూర్యుల కాంతిగల వానినిగ, అప్రమేయం=అప్రమేయునిగ, సమంతాత్= అంతటను, త్వాం=నిన్ను, పశ్యామి= చూచుచున్నాను.

హే విష్ణో! కిరీటమును, గదను, చక్రమును ధరించి, అంతటను తేజోవంతమైన కాంతులను విరజిమ్ముచున్న నిన్ను దర్శించుచున్నాను. ప్రజ్వలి తాగ్నివలెను, జ్యోతిర్మయుడైన సూర్యునివలెను వెలుగొందుచున్న నీ అప్రమేయరూపము గాంచుచున్నాను.

18 త్వమక్షరం పరమం వేదితవ్యం

త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।

త్వమవ్యయః శాశ్వతధర్మగోప్తా

సనాతనస్త్వం పురుషో మతో మే ॥

త్వం-అక్షరం-పరమం-వేదితవ్యం-త్వం-అస్య-విశ్వస్య-పరం-నిధానం

త్వం-అవ్యయః-శాశ్వత ధర్మగోప్తా-సనాతనః-త్వం-పురుషః-మతః-మే

త్వం=నీవు, అక్షరం= అవినాశివి, పరమం= పరమాత్మవు, వేదితవ్యం= తెలియదగిన వాడవు, త్వం=నీవు, అస్య= ఈ, విశ్వస్య = విశ్వమునకు, పరం= పరమైన, నిధానం = ఆశ్రయుడవు, త్వం=నీవు, శాశ్వత ధర్మగోప్తా= సనాతన ధర్మమును రక్షించెడి, అవ్యయః= నిత్యుడవు, త్వం=నీవు, సనాతనః= సనాతనుడవైన, పురుషః=పురుషుడవు, మే=నాయొక్క, మతః= అభిప్రాయము.

పరమ - అక్షరస్వరూపుడవైన పరబ్రహ్మపరమాత్మవు నీవే, కనుక అందరికిని తెలిసికొనదగినవాడవు. ఈ జగత్తునకు నీవే పరమాశ్రయుడవు. సనాతన ధర్మరక్షకుడవు. నీవు అవ్యయుడవు. సనాతనపురుషుడవు, అని నా అభిప్రాయము.

19 అనాదిమధ్యాంతమనంతవీర్యమ్

అనంతబాహుం శశిసూర్యనేత్రమ్ ।

పశ్యామి త్వాం దీప్తహుతాశవక్త్రం

స్వతేజసా విశ్వమిదం తపంతమ్ ॥

అనాదిమధ్యాంతం-అనంతవీర్యం-అనంతబాహుం-శశిసూర్యనేత్రం

పశ్యామి-త్వాం-దీప్తహుతాశవక్త్రం-స్వతేజసా-విశ్వం- ఇదం-తపంతం

త్వాం=నిన్ను, అనాదిమధ్యాంతం = ఆదిమధ్యాంత రహితుడవుగను, అనంతవీర్యం= అంతములేని తేజోవంతుడుగను, అనంతబాహుం=అనంతమైన బాహువులు గలవానినిగను, శశిసూర్యనేత్రం = చంద్ర సూర్యులు కన్నులుగాగల వాడవుగను, దీప్తహుతాశ వక్త్రం= ప్రజ్వలించుచున్న అగ్ని ముఖములయందు గలవాడవుగను, స్వతేజసా= స్వీయమైన తేజస్సుచేత, ఇదం= ఈ , విశ్వం= విశ్వమును, తపంతం= తపింపజేయువాడవుగను, పశ్యామి = చూచుచున్నాను.

నీవు అదిమధ్యాంతరహితుడవు. అపరిమితశక్తిశాలివి. అసంఖ్యాకములైన భుజములు గలవాడవు. సూర్యచంద్రులు నీ నేత్రములు. అగ్నివలె నీ ముఖము ప్రజ్వరిల్లుచున్నది. నీ తేజస్సుచేత ఈ జగత్తును తపింపజేయు చున్నావు. అట్టి నిన్ను నేను గాంచుచున్నాను.

20 ద్యావాపృథివ్యోరిదమంతరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥

ద్యావాపృథివ్యోః- ఇదం-అంతరం-హి-వ్యాప్తం-త్వయా- ఏకేన-దిశః-చ-సర్వాః

దృష్ట్వా- అద్భుతం-రూపం- ఉగ్రం-తవ- ఇదం- లోకత్రయం - ప్రవ్యథితం-మహాత్మన్

మహాత్మన్= మహాత్మా, ద్యావాపృథివ్యోః= భూమ్యాకాశాల యొక్క, ఇదం = ఈ, అంతరం= మధ్యప్రదేశము, సర్వాః= సమస్తమైన, దిశః చ = దిక్కులు, ఏకేన = ఒక్కడవైన, త్వయా= నీచేత, వ్యాప్తం హి = వ్యాపింపబడి యున్నవికదా, తవ = నీయొక్క,

అద్భుతం =అద్భుతమైన, ఉగ్రం= భయంకరమైన, ఇదం= ఈ , రూపం= రూపమును, దృష్ట్వా= చూచి, లోకత్రయం = మూడు లోకములు, ప్రవ్యథితం= భయపడినవి.

ఓ మహాత్మా ! దివినుండి భువివఱకుగల అంతరిక్షమునందంతటను అన్ని దిశలను నీవే పరిపూర్ణుడవై యున్నావు. అద్భుతమైన నీ భయంకర రూపమును చూచి, ముల్లోకములును మిగుల భీతిని చెందిచున్నవి.

21 అమీ హి త్వాం సురసంఘా విశంతి

కేచిద్భీతాః ప్రాంజలయో గృణంతి ।

స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః

స్తువంతి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥

అమీ-హి-త్వాం-సురసంఘాః-విశంతి కేచిత్-భీతాః-ప్రాంజలయః-గృణంతి

స్వస్తి- ఇతి- ఉక్త్వా- మహర్షి సిద్ధ సంఘాః-స్తువంతి-త్వాం-స్తుతిభిః -పుష్కలాభిః

అమీ= ఈ, సురసంఘాః= దేవతాసమూహములు, త్వాం= నిన్ను, విశంతి=ప్రవేశించు చున్నవి, కేచిత్=కొందరు, భీతాః= భయపడినవారై, ప్రాంజలయః= చేతులు జోడించిన వారై, గృణంతి = స్తుతించుచున్నారు, మహర్షి సిద్ధసంఘాః= మహర్షుల , సిద్ధపురుషుల సమూహము, స్వస్తి ఇతి = స్వస్తియని, ఉక్త్వా= పలుకుచు, పుష్కలాభిః= అనేకములైన, స్తుతిభిః= స్తోత్రములచేత, త్వాం= నిన్ను, స్తువంతి హి = స్తుతించుచున్నారు.

ఇదిగో, ఆ దేవతలెల్లరును నీలో ప్రవేశించుచున్నారు. కొందఱు భయపడినవారై అంజలి ఘటించి, నీ నామగుణములను కీర్తించుచున్నారు. మహర్షులును, సిద్ధులును స్వస్తివచనములతోడను, ఉత్తమోత్తమ స్తోత్రముల తోడను నిన్ను ప్రార్థించుచున్నారు.

22 రుద్రాదిత్యా వసవో యే చ సాధ్యాః

విశ్వేఽశ్వినౌ మరుతశ్చోష్మపాశ్చ ।

గంధర్వయక్షాసురసిద్ధసంఘాః

వీక్షంతే త్వాం విస్మితాశ్చైవ సర్వే ॥

రుద్రాదిత్యాః-వసవః-యే-చ-సాధ్యాః-విశ్వే-అశ్వినౌ-మరుతః-చ- ఊష్మపాః-చ

గంధర్వయక్షాసురసిద్ధ సంఘాః-వీక్షంతే-త్వాం-విస్మితాః-చ- ఏవ-సర్వే

రుద్రాదిత్యాః= రుద్రులు, ఆదిత్యులు, వసవః= వసువులు, యే= ఎవరు, సాధ్యాః చ =సాధ్యులు, విశ్వే= విశ్వేదేవతలు, అశ్వినౌ= అశ్వినీదేవతలు, మరుతః చ = వాయుదేవతలు, ఊష్మపాః చ = పితృదేవతలు, గంధర్వ యక్షాసుర సిద్ధసంఘాః= గంధర్వులు, యక్షులు, అసురులు, సిద్ధులు మొదలగువారి సమూహములు, సర్వే=అందరును, విస్మితాః చ ఏవ = విస్మయమును పొందినవారలై, త్వాం= నిన్ను, వీక్షంతే= చూచుచున్నారు.

ఏకాదశరుద్రులును, ద్వాదశాదిత్యులును, అష్టవసువులును, సాధ్యులును, విశ్వేదేవతలును, అశ్వినీకుమారులును, మరుద్గణములును, పితరులును అట్లే గంధర్వయక్షాసురసిద్ధ సముదాయములును సంభ్రమాశ్చర్య ములతో నిన్నే గాంచుచున్నారు.

23 రూపం మహత్తే బహువక్త్రనేత్రం

మహాబాహో బహుబాహూరుపాదమ్ ।

బహూదరం బహుదంష్ట్రాకరాళం

దృష్ట్వా లోకాః ప్రవ్యథితాస్తథాహమ్ ॥

రూపం-మహత్-తే-బహువక్త్రనేత్రం-మహాబాహో- బహుబాహూరుపాదం

బహూదరం-బహుదంష్ట్రకరాలం-దృష్ట్వా-లోకాః-ప్రవ్యథితాః-

తథా- అహం, మహాబాహో = కృష్ణా, బహువక్త్రనేత్రం = అనేకములైన ముఖములు, కన్నులు గలదియు, బహుబాహూరుపాదం = అనేకములైన బాహువులు, ఊరువులు, పాదములు గలదియు, బహూదరం=అనేక పొట్టలు గలదియు, బహుదంష్ట్రాకరాలం = అనేకములైన కోఱలచేత భయంకరమ్మైనదియు, మహత్= గొప్పదియునైన, తే=నీయొక్క, రూపం= రూపమును, దృష్ట్వా=చూచి, లోకాః= లోకములు, తథా= అటులనే, అహం=నేను, ప్రవ్యథితాః= భయమును పొందినవి.

హే మహాబాహో ! అసంఖ్యాకములైన వక్త్రములను, నేత్రములను, చేతులను, తొడలను, పాదములను, ఉదరములను, కోరలను కలిగిన మిక్కిలి భయంకరమ్మైన నీ రూపమును చూచి, అందఱును భయకంపితులగుచున్నారు. నేనుకూడ అలాగే భయపడుచున్నాను.

24 నభఃస్పృశం దీప్తమనేకవర్ణం

వ్యాత్తాననం దీప్తవిశాలనేత్రమ్ ।

దృష్ట్వా హి త్వాం ప్రవ్యథితాంతరాత్మా

ధృతిం న విందామి శమం చ విష్ణో ॥

నభః స్పృశం-దీప్తం-అనేకవర్ణం-వ్యాత్తాననం-దీప్త విశాలనేత్రం

దృష్ట్వా-హి-త్వాం-ప్రవ్యథితాంతరాత్మా-ధృతిం-న-విందామి-శమం- చ- విష్ణో

విష్ణో=కృష్ణా, స్పృశం= ఆకాశమును తాకెడివాడవు, దీప్తం= ప్రకాశమానుడవు, అనేకవర్ణం= ఎన్నో రంగులు గలవాడవు, వ్యాత్తాననం= తెరచిన నోళ్ళు గలవాడవు, దీప్తవిశాల నేత్రం= ప్రజ్వలించు విశాలనేత్రములు గలవాడవు అగు, త్వాం= నిన్ను, దృ ష్ట్వా= చూచి, ప్రవ్యథితాంతరాత్మా = భయపడిన అంతరాత్మ గలవాడనై, ధృతిం= ధైర్యమును, శమం చ= శాంతిని, న విందామి హి=పొందజాలకున్నాను గదా.

ఏలనన హే విష్ణో ! నీ రూపము అంతరిక్షమును తాకుచున్నది. అది అనేకవర్ణములతో దేదీప్యమానమై వెలుగుచున్నది. కాంతులను విరజిమ్ముచున్న విశాలనేత్రములతో, విస్తరించిన ముఖములతో అద్భుతముగా ఒప్పుచున్నది. అట్టి నీ రూపమును చూచిన నా మనస్సు తత్తరపడుచున్నది. అందువలన నా ధైర్యము సడలినది. శాంతి పొందలేకయున్నాను.

25 దంష్ట్రాకరాళాని చ తే ముఖాని

దృ ష్ట్వైవ కాలానలసన్నిభాని ।

దిశో న జానే న లభే చ శర్మ

ప్రసీద దేవేశ జగన్నివాస ॥

దంష్ట్రాకరాళాని-చ-తే-ముఖాని-దృష్ట్వా- ఏవ-కాలానల సన్నిభాని

దిశః-న-జానే-న-లభే-చ-శర్మ-ప్రసీద-దేవేశ-జగన్నివాస

దంష్ట్రాకరాళాని-కోఱలచే భయంకరమైనవియు, కాలానల సన్నిభాని = ప్రళయాగ్నిని బోలిన, తే=నీయొక్క, ముఖాని= ముఖములను, దృష్ట్వా ఏవ= చూచియే, దిశః= దిక్కులను, న జానే=తెలిసికొనజాలకున్నాను, శర్మ= సుఖమును, న లభే చ = పొందజాలకున్నాను, దేవేశ= దేవదేవా, జగన్నివాస= జగదాశ్రయా, ప్రసీద=ప్రసన్నుడ వగుము.

ఓ జగన్నివాసా ! భయంకరములైన కోరలతో ఒప్పుచున్న నీ ముఖములు ప్రళయాగ్ని జ్వాలలవలె భీతిగొల్పుచున్నవి. వాటిని చూచిన నాకు దిక్కుతోచకున్నది. నెమ్మది శూన్యమైనది. ఓ దేవేశా! ప్రసన్నుడ వగుము.

26 అమీ చ త్వాం ధృతరాష్ట్రస్య పుత్రాః

సర్వే సహైవావనిపాలసంఘైః

భీష్మో ద్రోణః సూతపుత్రస్తథాసౌ

సహాస్మదీయైరపి యోధముఖ్యైః ॥

అమీ-చ-త్వాం-ధృతరాష్ట్రస్య-పుత్రాః-సర్వే-సహ- ఏవ-అవనిపాలసంఘైః

భీష్మః-ద్రోణః-సూతపుత్రః-తథా-అసౌ-సహ-అస్మదీయైః-అపి -యోధముఖ్యైః

అమీ= ఈ, ధృతరాష్ట్రస్య = ధృతరాష్ట్రునియొక్క, పుత్రాః=కుమారులును, అవనిపాల సంఘైః సహ ఏవ= రాజసమూహముతో గూడి, తథా=అటులే, భీష్మః= భీష్ముడు, ద్రోణః= ద్రోణుడు, అసౌ= ఈ, సూతపుత్రః= సూతపుత్రుడు, అస్మదీయైః= మనవారైన, యోధముఖ్యైః సహ అపి= యుద్ధప్రముఖులతోకూడా, సర్వే చ = అందరును.

ఇచ్చట చేరియున్న ఈ ధృతరాష్ట్రపుత్రులు ఇతర రాజన్యులతో సహా నీలో ప్రవేశించు చున్నారు. భీష్మపితామహుడు, ద్రోణుడు, కర్ణుడు, అట్లే మన పక్షమునందలి ప్రధానయోధులు అందఱును

27 వక్త్రాణి తే త్వరమాణా విశంతి

దంష్ట్రాకరాళాని భయానకాని ।

కేచిద్విలాగ్నా దశనాంతరేషు

సందృశ్యంతే చూర్ణితైరుత్తమాంగైః ॥

వక్త్రాణి-తే-త్వరమాణాః-విశంతి-దంష్ట్రాకరాలాని-భయానకాని

కేచిత్-విలగ్నాః-దశనాంతరేషు-సందృశ్యంతే-చూర్ణితైః- ఉత్తమాంగైః

త్వరమాణాః = తొందరపడుచున్నవారై, త్వాం= నీలో, దంష్ట్రాకరాళాని= కోఱలతో వికారమైన, భయానకాని= భయంకరమైన, తే=నీయొక్క, వక్త్రాణి= ముఖములను, విశంతి= ప్రవేశించుచున్నారు, కేచిత్= కొందరు, దశనాంతరేషు= దంతములమధ్య,

విలగ్నాః= చిక్కినవారై, చూర్ణితైః=పొడుము చేయబడినవారై, ఉత్తమాంగైః= శిరములతో, సందృశ్యంతే= కనబడుచున్నారు.

భయంకరములైన కోరలతోగూడిన నీ ముఖములయందు అతివేగముగా పరుగులుదీయుచు ప్రవేశించుచున్నారు. కొందఱి తలలు కోరల మధ్యబడి నుగ్గునుగ్గైపోవుచుండగా వారు దంతములలో చిక్కుకొని కనిపించుచున్నారు.

28 యథా నదీనాం బహవోఽంబువేగాః

సముద్రమేవాభిముఖా ద్రవంతి ।

తథా తవామీ నరలోకవీరాః

విశంతి వక్త్రాణ్యభివిజ్వలంతి ॥

యథా-నదీనాం-బహవః-అంబువేగాః-సముద్రం- ఏవ- అభిముఖాః -ద్రవంతి

తథా-తవ-అమీ-నరలోక వీరాః-విశంతి-వక్త్రాణి-అభివిజ్వలంతి

నదీనాం=నదులయొక్క, బహవః= బహువిధములైన, అంబువేగాః= నీటి ప్రవాహములు, యథా = ఏ రీతిని, సముద్రం ఏవ = సముద్రమునే, అభిముఖాః= ఎదుర్కొని, ద్రవంతి= ప్రవహించుచున్నవో, తథా=అట్లే, అమీ= ఈ, నరలోకవీరాః= రాజశ్రేష్ఠులు, తవ= నీయొక్క, అభివిజ్వలంతి= ప్రజ్వలించుచున్న, వక్త్రాణి= ముఖములను, విశంతి= ప్రవేశించుచున్నారు.

అనేకములైన నదీనదములప్రవాహములన్నియును సహజముగా సముద్రమునకు అభిముఖముగా ప్రవహించుచు అందు ప్రవేశించుచున్నట్లు, ఈ శ్రేష్ఠులైన సమరయోధులు నరలోకవీరులు కూడ జ్వలించుచున్న నీ కభిముఖులై ప్రవేశించుచున్నారు.

29 యథా ప్రదీప్తం జ్వలనం పతంగాః

విశంతి నాశాయ సమృద్ధవేగాః ।

తథైవ నాశాయ విశంతి లోకాః

తవాపి వక్త్రాణి సమృద్ధవేగాః ॥

యథా-ప్రదీప్తం-జ్వలనం-పతంగాః-విశంతి-నాశాయ-సమృద్ధవేగాః

తథా- ఏవ-నాశాయ-విశంతి-లోకాః-తవ-అపి-వక్త్రాణి-సమృద్ధవేగాః

పతంగాః= మిడుతలు, ప్రదీప్తం=మండుచున్న, జ్వలనం=అగ్నిని, సమృద్ధవేగాః= అతివేగము గలవియై, యథా= ఏ రీతి, నాశాయ= నాశము కొరకు, విశంతి=ప్రవేశించు చున్నవో, తథా ఏవ= ఆ రీతినే, లోకాః అపి= జనసమూహము లును, సమృద్ధవేగాః= అతివేగము గలవియై, తవ= నీయొక్క, వక్త్రాణి= ముఖములను, నాశాయ=నాశము కొరకు, విశంతి= ప్రవేశించుచున్నవి.

మిడుతలన్నియును మోహవశమున బాగుగా మండుచున్న అగ్నివైపు అతివేగముగా పరుగెత్తి, తమ నాశనముకొఱకు అందు ప్రవేశించి, నశించునట్లు ఈ వీరులందఱును తమనాశమునకై అతివేగముగా పరుగెత్తి, నీ నోళ్ళయందు నాశముగోరి ప్రవేశించుచున్నారు.

30 లేలిహ్యసే గ్రసమానః సమంతాత్

లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః ।

తేజోఽభిరాపూర్య జగత్ సమగ్రం

భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో ॥

లేలిహ్యసే-గ్రసమానః-సమంతాత్-లోకాన్-సమగ్రాన్-వదనైః-జ్వలద్భిః

తేజోభిః- ఆపూర్య-జగత్-సమగ్రం-భాసః-తవ- ఉగ్రాః-ప్రతపంతి-విష్ణో

విష్ణో=విష్ణుమూర్తీ, జ్వలద్భిః=మండుచున్న, వదనైః= నోరులచేతను, సమంతాత్= అన్నివైపులనుండి, సమగ్రాన్= సమస్తమైనట్టి, లోకాన్= లోకములను, గ్రసమానః= మ్రింగుచు, లేలిహ్యసే= ఆస్వాదించుచున్నావు, తవ=నీయొక్క, ఉగ్రాః= ప్రచండమైన, భాసః= కాంతులు, సమగ్రం= సమస్తమైన, జగత్= జగత్తును, తేజోభిః= కాంతులచేత, ఆపూర్య= నింపి, ప్రతపంతి=తపింపచేయుచున్నవి.

హే విష్ణో! ప్రజ్వలించుచున్న నీ ముఖములతో సమస్త లోకములను అన్నివైపులనుండి కబళించుచు మాటిమాటికిని చప్పరించుచున్నావు. నీ ఉగ్రతేజస్సులు సమస్తమైన జగత్తును తపింపజేయు చున్నవి.

31 ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో

నమోఽస్తు తే దేవవర ప్రసీద ।

విజ్ఞాతుమిచ్ఛామి భవంతమాద్యం

న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥

ఆఖ్యాహి-మే-కః-భవాన్- ఉగ్రరూపః-నమః-అస్తు-తే-దేవవర-ప్రసీద

విజ్ఞాతుం- ఇచ్ఛామి-భవంతం- ఆద్యం-న-హి-ప్రజానామి-తవ-ప్రవృత్తిం

దేవవర= దేవదేవా, ఉగ్రరూపః=భయంకర రూపుడవైన, భవాన్=నీవు, కః= ఎవరో, మే=నాకు, ఆఖ్యాహి=చెప్పుము, తే=నీకొఱకు, నమః అస్తు=వందనము అగుగాక, ప్రసీద= ప్రసన్నుడవగుము, ఆద్యం= ఆదిపురుషుడవైన, భవంతం= నిన్ను, విజ్ఞాతుం= తెలిసికొను, ఇచ్ఛామి= కోరుచున్నాను, తవ=నీయొక్క, ప్రవృత్తిం= ప్రవర్తనమును, న ప్రజానామి హి= తెలియలేకున్నాను.

ఓ పరమాత్మా ! నీకు నా నమస్కారములు - ప్రసన్నుడవు కమ్ము. ఉగ్రరూపుడవైన నీవు ఎవరో దయతో నాకు తెలుపుము. ఆదిపురుషుడవైన నిన్ను విశదముగా తెలిసికొనగోరుచున్నాను. ఏలనన నీ ప్రవృత్తి నాకు బోధపడుటలేదు.

శ్రీభగవాన్ ఉవాచ

32 కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో

లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।

ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే

యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥

కాలః-అస్మి-లోకక్షయకృత్-ప్రవృద్ధః-లోకాన్-సమాహర్తుం- ఇహ- ప్రవృత్తః

ఋతే-అపి-త్వాం-న-భవిష్యంతి-సర్వే-యే-అవస్థితాః-ప్రత్యనీకేషు -యోధాః

లోకక్షయకృత్= లోకసంహారకుడనై, ప్రవృద్ధః= వృద్ధిచెందిన, కాలః= కాలుడును, అస్మి= అయియున్నాను, ఇహ= ఇప్పుడు, లోకాన్= లోకములను, సమాహర్తుం=సంహరించుటకు, ప్రవృత్తః= ప్రవర్తించినవాడను, యే= ఏ, యోధాః= యోధులు, ప్రత్యనీకేషు=ప్రతిపక్షసైన్యములందు, అవస్థితాః= ఉండిరో, సర్వే= వారందరు, త్వాం ఋతే అపి= నీవు లేకపోయినను, న భవిష్యంతి= ఉండరు.

శ్రీ భగవానుడు పలికెను - నేను లోకములనన్నింటిని తుదముట్టించుటకై విజృంభించిన మహాకాలుడను. ఇప్పుడు ఈ లోకములను రూపుమాపుటకై పూనుకొనియున్నాను. కనుక నీవు యుద్ధముచేయకున్ననూ ప్రతిపక్షముననున్న ఈ వీరులెవ్వరును జీవించియుండరు.

33 తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వ

జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।

మయ్యైవైతే నిహతాః పూర్వమేవ

నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥

తస్మాత్-త్వం- ఉత్తిష్ఠ-యశః-లభస్వ-జిత్వా-శత్రూన్-భుంక్ష్వ-రాజ్యం- సమృద్ధం

మయా- ఏవ- ఏతే-నిహతాః-పూర్వం- ఏవ-నిమిత్తమాత్రం-భవ- సవ్యసాచిన్

తస్మాత్=అందువలన, త్వం=నీవు, ఉత్తిష్ఠ= లెమ్ము, శత్రూన్= శత్రువులను, జిత్వా= జయించి, యశః=కీర్తిని, లభస్వ=పొందుము, సమృద్ధం=సంపూర్ణమగు, రాజ్యం=రాజ్యమును, భుంక్ష్వ=అనుభవింపుము, ఏతే= ఈ, మయా ఏవ= నాచేతనే, పూర్వమే=పూర్వమే, నిహతాః= చంపబడిరి, సవ్యసాచిన్=అర్జునా, నిమిత్తమాత్రం= నిమిత్తమాత్రుడవు , భవ=కమ్ము.

కాబట్టి ఓ సవ్యసాచీ ! లెమ్ము, కీర్తి గాంచుము. శత్రువులను జయించి సర్వసంపదలతో తులతూగు రాజ్యమును అనుభవింపుము. వీరందఱును నా చేత మునుపే చంపబడియున్నారు. నీవు నిమిత్తమాత్రుడవు కమ్ము.

34 ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ

కర్ణం తథాన్యానపి యోధవీరాన్ ।

మయా హతాంస్త్వం జహి మా వ్యథిష్ఠా

యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్ ॥

ద్రోణం-చ-భీష్మం-చ-జయద్రథం-చ-కర్ణం-తథా-అన్యాన్-అపి- యోధవీరాన్

మయా-హతాన్-త్వం-జహి-మా-వ్యథిష్ఠాః-యుధ్యస్వ-జేతాసి-రణే -సపత్నాన్.

మయా=నాచేత, హతాన్= చంపబడిన, ద్రోణం చ=ద్రోణుని, భీష్మం చ=భీష్ముని, జయద్రథం చ = జయద్రథుని, కర్ణం=కర్ణుని, తథా=అటులనే, అన్యాన్= ఇతరులైన, యోధవీరాన్ అపి= యోధవీరులను సైతము, త్వం=నీవు, జహి=చంపుము, మావ్యథిష్ఠాః=

విచార పడకుము, యుధ్యస్వ=యుద్ధము చేయుము, రణే=యుద్ధమునందు, సపత్నాన్=శత్రువులను, జేతాసి= జయింపగలవు.

ఇదివరకే నాచే చంపబడిన భీష్మ, ద్రోణ, జయద్రథ కర్ణాది యుద్ధ వీరులందఱిని నీవు సంహరింపుము. భయపడకుము. రణరంగమున శత్రువులను తప్పక జయింపగలవు. కనుక యుద్ధము చేయుము.

సంజయ ఉవాచ

35 ఏతచ్ఛ్రుత్వా వచనం కేశవస్య

కృతాంజలిర్వేపమానః కిరీటీ ।

నమస్కృత్వా భూయ ఏవాహ కృష్ణం

సగద్గదం భీతభీతః ప్రణమ్య ॥

ఏతత్-శ్రుత్వా-వచనం-కేశవస్య-కృతాంజలిః-వేపమానః-కిరీటి

నమస్కృత్వా-భూయః- ఏవ- ఆహ-కృష్ణం-సగద్గదం-భీతభీతః- ప్రణమ్య

కిరీటీ=అర్జునుడు, కేశవస్య= శ్రీకృష్ణునియొక్క, ఏతత్= ఈ, వచనం= వాక్యమును, శ్రుత్వా= విని, కృతాంజలిః= చేతులు జోడించినవాడును, వేపమానః=వణుకుచున్న వాడునై, కృష్ణం=కృష్ణుని, నమస్కృత్వా=నమస్కరించి, ప్రణమ్య=వినమ్రుడై, భీతభీతః= మిగుల భయపడుచు, సగద్గదం= గద్గద స్వరముతో, భూయః ఏవ=మరల, ఆహ= పలికెను.

సంజయుడు పలికెను - ఓ రాజా! శ్రీ కృష్ణపరమాత్మ యొక్క ఈ మాటలను విని, అర్జునుడు వణకుచు, చేతులు జోడించి నమస్కరించెను, మఱల మిక్కిలి భయముతో ప్రణమిల్లి, గద్గదస్వరముతో తడబడుచు ఇలాపలికెను.

అర్జున ఉవాచ

36 స్థానే హృషీకేశ తవ ప్రకీర్త్యా జగత్ప్రహృష్యత్యనురజ్యతే చ ।

రక్షాంసి భీతాని దిశో ద్రవంతి సర్వే నమస్యంతి చ సిద్ధసంఘాః ।

స్థానే-హృషీకేశ-తవ-ప్రకీర్త్యా-జగత్-ప్రహృష్యతి-అనురజ్యతే-చ

రక్షాంసి-భీతాని-దిశః-ద్రవంతి-సర్వే-నమస్యంతి-చ-సిద్ధసంఘాః

హృషీకేశ=కృష్ణా, తవ=నీయొక్క, ప్రకీర్త్యా=మాహాత్మ్యముచేత, జగత్=జగత్తు, ప్రహృష్యతి=సంతసించుచున్నది, అనురజ్యతే చ = అనురాగమును పొందుచున్నది, రక్షాంసి=రాక్షసులు, భీతాని=భయపడిన వారలై, దిశః=దిక్కులనుగూర్చి, ద్రవంతి=పరుగిడుచున్నారు, సర్వే=సమస్తమైన, సిద్ధసంఘాః = సిద్ధసంఘములు, నమస్యంతి చ=నమస్కారము చేయుచున్నవి, స్థానే=తగియున్నది.

అర్జునుడు పలికెను - ఓ అంతర్యామీ ! కేశవా ! నీమహత్యముచేత జగత్తు హర్షాతికములతో, అనురాగముతో ఉప్పొంగిపోవుచున్నది. ఇది సముచితము. భయగ్రస్తులైన రాక్షసులు నలుదిక్కులకును పారిపోవుచున్నారు. సిద్ధగణములవారెల్లరును ప్రణమిల్లు చున్నారు.

37 కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్ గరీయసే బ్రహ్మణోఽప్యాదికర్త్రే ।

అనంత దేవేశ జగన్నివాస త్వమక్షరం సదసత్ తత్పరం యత్ ॥

కస్మాత్-చ-తే-న-నమేరన్-మహాత్మన్-గరీయసే-బ్రహ్మణః-అపి- ఆదికర్త్రే

అనంత-దేవేశ-జగన్నివాస-త్వం-అక్షరం-సత్-అసత్-తత్పరం-యత్

మహాత్మన్=మహాత్మా, అనంత=అనంతుడా, దేవేశ=దేవదేవ, జగన్నివాస=జగదంతర్యామీ, సత్=సత్తు, అసత్ చ = అసత్తును, యత్= ఏదో, తత్పరం=దానికి పరమైన, అక్షరం=అక్షరబ్రహ్మము, త్వం=నీవు, అసి=అయియున్నావు, బ్రహ్మణః అపి=బ్రహ్మకును,

ఆదికర్త్రే= మూలకర్తవు, గరీయసే= గొప్పవాడవునైన, తే=నీకొరకు, కస్మాత్ = ఏల, న నమేరన్= నమస్కరింపకుందురు.

ఓ మహాత్మా ! నీవు సర్వశ్రేష్ఠుడవు. సృష్టికర్తయైన బ్రహ్మకే మూలకారకుడవు - కనుక వారు (సిద్ధాదులందఱును) నీకు నమస్కరింపక ఎట్లుండగలరు ? ఓ అనంతా! ఓ దేవేశా! సత్-అసత్‌లు నీవే. వాటికంటెను పరమైన అక్షరస్వరూపుడవు అనగా పరబ్రహ్మవు నీవే. నిన్ను ఎవరు నమస్కరింపకుందురు.

38 త్వమాదిదేవః పురుషః పురాణః

త్వమస్య విశ్వస్య పరం నిధానమ్ ।

వేత్తాసి వేద్యం చ పరం చ ధామ

త్వయా తతం విశ్వమనంతరూప ॥

త్వం- ఆదిదేవః-పురుషః-పురాణ-త్వం-అస్య-విశ్వస్య-పరం-నిధానం

వేత్తా-అసి-వేద్యం-చ-పరం-చ-ధామ-త్వయా-తతం-విశ్వం- అనంతరూప

అనంతరూప=అనంతరూపుడా, త్వం=నీవు, ఆదిదేవః= ఆదిదేవుడవు, పురాణః= సనాతనుడవైన, పురుషః= పురుషుడవు, త్వం=నీవు, అస్య= ఈ, విశ్వస్య= విశ్వమునకు, పరం= ఉత్తమమైన, నిధానం= ఆశ్రయానివి, వేత్తా= సర్వజ్ఞుడవు, వేద్యం చ = తెలియదగిన విషయమును, పరం చ=పొందదగిన, ధామ= ధామము, అసి= అయియున్నావు, విశ్వం= విశ్వము, త్వయా=నీచేత, తతం= వ్యాప్తమై యున్నది.

ఓ అనంతరూపా ! నీవు ఆదిదేవుడవు, సనాతనపురుషుడవు, ఈజగత్తునకు పరమాశ్రయుడవు. సర్వజ్ఞుడవు, సర్వవేద్యుడవు, పరంధాముడవు. ఈ జగత్తు అంతయును నీచేత వ్యాప్తమై యున్నది.

39 వాయుర్యమోఽగ్నిర్వరుణ శ్శశాంకః

ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ ।

నమో నమస్తేఽస్తు సహస్రకృత్వః

పునశ్చ భూయోఽపి నమో నమస్తే ॥

వాయుః-యమః-అగ్నిః-వరుణః-శశాంకః-ప్రజాపతిః-త్వం- ప్రపితామహః-చ

నమః-నమః-తే-అస్తు-సహస్రకృత్వః-పునః-చ-భూయః-అపి- నమః-నమః-తే

త్వం=నీవు, వాయుః=వాయువవు, యమః=యముడవు, అగ్నిః=అగ్నివి, వరుణః= వరుణుడవు, శశాంకః= చంద్రుడవు, ప్రజాపతిః= ప్రజాపతివి, ప్రపితామహః చ= ముత్తాతవును, తే=నీకొరకు, సహస్రకృత్వః=వేయిసారులు, నమో నమః= నమస్కారములు, అస్తు=అగుగాక, పునః చ=మరల, భూయః అపి= మరలకూడా, తే=నీకొరకు, నమోనమః= నమస్కారములు.

నీవే వాయుదేవుడవు, యముడవు, అగ్నివి, వరుణుడవు, చంద్రుడవు, ప్రజాపతియైన బ్రహ్మవు. బ్రహ్మకును జనకుడవు. నీకువేలకొలది నమస్కారములు. మఱల మఱల నమస్కారములు. ఇంకను నమస్కారములు.

40 నమః పురస్తాదథ పృష్ఠతస్తే

నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ ।

అనంతవీర్యామితవిక్రమస్త్వం

సర్వం సమాప్నోషి తతోఽసి సర్వః ॥

నమః-పురస్తాత్-అథ-పృష్ఠతః-తే-నమః-అస్తు-తే-సర్వతః- ఏవ-సర్వ

అనంతవీర్య-అమితవిక్రమః-త్వం-సర్వం-సమాప్నోషి-తతః-అసి-సర్వః

సర్వ=సర్వస్వరూపుడా, పురస్తాత్= ముందు, పృష్ఠత= వెనుక, తే=నీకు, నమః=నమస్కారము, అథ=అటుపిమ్మట, సర్వతః ఏవ= అన్నివైపులను, తే=నీకొరకు, నమః=నమస్కారము, అస్తు=అగుగాక, త్వం=నీవు, అనంత=అపరిమితమైన, వీర్యామిత విక్రమః=శక్తిసామర్థ్యములు గలవాడవు, సర్వం=సర్వమును, సమాప్నోషి=వ్యాపించి యున్నావు, తతః=అందువలన, సర్వః= సర్వస్వరూపుడవు, అసి=అయియున్నావు.

అనంతసామర్థ్యముగలవాడా ! నీకు ఎదురుగా ఉండియు, వెనుక నుండియు నమస్కరించుచున్నాను. ఓ సర్వాత్మా! నీకు అన్నివైపులనుండియు నమస్కారములు. ఏలనన అనంతపరాక్రమశాలివై నీవు జగత్తంతటను వ్యాపించి యున్నవాడవు. అందుచేతనే సర్వుడనబడుచున్నావు.

41 సఖేతి మత్వా ప్రసభం యదుక్తం

హే కృష్ణ! హే యాదవ ! హే సఖేతి ।

అజానతా మహిమానం తవేదం

మయా ప్రమాదాత్ ప్రణయేన వాపి ॥

సఖా- ఇతి-మత్వా-ప్రసభం-యత్- ఉక్తం-హే-కృష్ణ-హే-యాదవ-హే- సఖే-ఇతి

అజానతా-మహిమానం-తవ- ఇదం-మయా-ప్రమాదాత్ -ప్రణయేన-వా-అపి

తవ=నీయొక్క, ఇదం= ఈ, మహిమానం= మాహాత్మ్యమును, అజానతా=తెలియక, మయా=నాచేత, ప్రమాదాత్= ఆకస్మికంగా గాని, ప్రణయేన వా అపి= ప్రేమచేతగాని, సఖా ఇతి మత్వా= స్నేహితుడవని భావించి, ప్రసభం=నిర్లక్ష్యముగను, హే కృష్ణ= హే కృష్ణా, హే యాదవ = హే యాదవుడా, హేసఖే= హే మిత్రుడా, ఇతి=అని, యత్= ఏది, ఉక్తం= చెప్పబడినదో... ..

42 యచ్చావహాసార్థమసత్కృతో౽సి

విహారశయ్యాసనభోజనేషు ।

ఏకో౽థ వాప్యచ్యుత తత్సమక్షం

తత్ క్షామయే త్వామహమప్రమేయమ్ ॥

యత్-చ-అవహాసార్థం-అసత్కృతః-అసి-విహారశయ్యాసనభోజనేషు

ఏకః-అథవా-అపి-అచ్యుత-తత్సమక్షం-తత్-క్షామయే-త్వాం- అహం - అప్రమేయం

అచ్యుత= అచ్యుతుడా , విహారశయ్యాసన భోజనేషు= విహారములయందును, పడకయందును, కూర్చొనుటయందును, భోజనము లందును, అవహాసార్థం= పరిహాసమునకై, ఏకః= ఒంటరిగా నున్నపుడు, అథవా అపి= వెనుకను, తత్సమక్షం= పరులముందుగాని, అసత్కృతః అసి=అవమానింప బడితివి, యత్ చ= ఏదో, తత్= దానినంతయును, అప్రమేయం=అప్రమేయుడవైన, త్వాం= నిన్ను, అహం= నేను, క్షామయే = క్షమము గోరుచున్నాను.

నీ మహిమను ఎఱుగక నిన్ను నా సఖునిగా భావించి, చనువుచేగాని, పొరపాటువలనగాని, ఓ కృష్ణా! ఓయాదవా! ఓ మిత్రమా! అనుచు తొందరపాటుతో ఆలోచింపక, నేను నిన్ను సంబోధించి ఉంటిని. ఓ అచ్యుతా! విహారశయ్యాసన భోజనాది సమయములయందు ఏకాంతమునగాని, అన్యసఖుల సమక్షమున గాని సరసమునకై పరిహాసములాడి, నేను నిన్ను కించపఱచి యుండవచ్చును. ఓ అప్రమేయస్వరూపా! నా అపరాధముల నన్నింటిని క్షమింపుమని నిన్ను వేడుకొనుచున్నాను.

43 పితా౽సి లోకస్య చరాచరస్య

త్వమస్య పూజ్యశ్చ గురుర్గరీయాన్ ।

న త్వత్సమోఽస్త్వ భ్యదికః కుతోఽన్యో

లోకత్రయోఽప్యప్రతిమప్రభావ ॥

పితా-అసి-లోకస్య-చరాచరస్య-త్వం-అస్య-పూజ్యః-చ-గురుః- గరీయాన్

న-త్వత్సమః-అస్తి-అభ్యధికః-కుతః-అన్యః-లోకత్రయే-అపి-అప్రతిమ ప్రభావ

అప్రతిమప్రభావ=అతిశయ ప్రభావము గల ఓ కృష్ణా, త్వం=నీవు, అస్య= ఈ, చరాచరస్య= చరాచర స్వరూపమైన, లోకస్య=లోకమునకు, పితా అసి= తండ్రివి, పూజ్యః= పూజ్యుడవు, గురుః=గురువు, గరీయాన్ చ=గొప్పవాడవును, అసి=అయియున్నావు, లోకత్రయే అపి=ముల్లోకములయందును, త్వత్సమః=నీకు సమానుడు, న అస్తి=లేడు, అభ్యదికః= అధికుడైన, అన్యః= ఇతరుడు, కుతః= ఎక్కడున్నాడు.

ఓ అనుపమప్రభావా ! ఈ సమస్త చరాచరజగత్తునకు నీవే తండ్రివి. నీవు పూజ్యుడవు. గురుడవు. సర్వశ్రేష్ఠుడవు. ఈ ముల్లోకములయందును నీతో సమానుడెవ్వడును లేడు. ఇంక నిన్ను మించిన అధికుడెట్లుండును?

44 తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం ప్రసాదయే త్వామహమీశమీడ్యమ్ ।

పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్ ॥

తస్మాత్-ప్రణమ్య-ప్రణిధాయ-కాయం-ప్రసాదయే-త్వాం-అహం- ఈశం-ఈడ్యం

పితా- ఇవ-పుత్రస్య-సఖా- ఇవ- సఖ్యుః- ప్రియః-ప్రియాయాః-అర్హసి- దేవ -సోఢుం

తస్మాత్=అందువలన, ఈశం= ఈశుడవు, ఈడ్యం=ప్రస్తుతింపదగిన వాడవు, త్వాం= నిన్నుగూర్చి, అహం=నేను, కాయం=శరీరమును, ప్రణిధాయ=వంచి, ప్రణమ్య=ప్రణమిల్లి, ప్రసాదయే= అనుగ్రహింప వేడుచున్నాను, దేవ=కృష్ణా, పుత్రస్య=

పుత్రుని తప్పును, పితా ఇవ= తండ్రివలెను, సఖ్యుః= సఖుని తప్పును, సఖా ఇవ= సఖుని వలెను, ప్రియాయాః=ప్రియురాలి తప్పును, ప్రియః ఇవ= ప్రియుని వలెను, సోఢుం= సహించుటకు, అర్హసి= తగియున్నావు.

కనుక ఓ ప్రభూ! నాశరీరమును నీపాదములకడనిడి, సాష్టాంగముగా ప్రణమిల్లుచున్నాను. స్తవనీయుడవు. సర్వేశ్వరుడవు ఐన నీవు నాయందు ప్రసన్నుడవగుటకై నిన్ను ప్రార్థించుచున్నాను. దేవా! కుమారుని తండ్రి క్షమించినట్లును, మిత్రుని మిత్రుడు క్షమించినట్లును, భార్యను భర్త క్షమించినట్లును, నా అపరాధములను నీవు క్షమింపుము.

45 అదృష్టపూర్వం హృషితోఽస్మి దృష్ట్వా

భయేన చ ప్రవ్యథితం మనో మే ।

తదేవ మే దర్శయ దేవరూపం

ప్రసీద దేవేశ జగన్నివాస ॥

అదృష్టపూర్వం-హృషితః-అస్మి-దృష్ట్వా-భయేన -చ-ప్రవ్యథితం-మనః-మే

తత్- ఏవ-మే-దర్శయ-దేవరూపం-ప్రసీద-దేవేశ-జగన్నివాస

అదృష్టపూర్వం-పూర్వమెన్నడూ దర్శించని రూపమును, దృష్ట్వా= చూచి, హృషితః= సంతసించినవాడవు, అస్మి=అగుచున్నాను, మే=నాయొక్క, మనః= మనస్సు, భయేన= భయముచేత, ప్రవ్యథితం చ = బాధింపబడు చున్నది, దేవేశ=దేవదేవా, జగన్నివాస= జగదాశ్రయా, మే=నాకు, తత్= ఆపూర్వపు, దేవరూపం ఏవ=దివ్యరూపమునే, దర్శయ= చూపుము, ప్రసీద=కరుణింపుము.

మునుపు ఎన్నడును చూడని ఆశ్చర్యకరమైన ఈ రూపమును గాంచి, మిక్కిలి సంతసించితిని. కాని భయముచే నామనస్సు కలవరపాటు పొందినది. కనుక

చతుర్భుజయుక్తుడవై విష్ణురూపముతోడనే నాకు దర్శనమిమ్ము. ఓ దేవేశా! జగన్నివాసా ! కరుణించుము.

46 కిరీటినం గదినం చక్రహస్తమ్

ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।

తేనైవ రూపేణ చతుర్భుజేన

సహస్రబాహో! భవ విశ్వమూర్తే! ।

కిరీటినం-గదినం-చక్రహస్తం- ఇచ్ఛామి- త్వాం -ద్రష్టుం-అహం-తథా- ఏవ

తేన- ఏవ-రూపేణ-చతుర్భుజేన-సహస్రబాహో-భవ-విశ్వమూర్తే

విశ్వమూర్తే=విశ్వరూపా, అహం=నేను, కిరీటినం=కిరీటముగలవాడవు, గదినం= గద గలవాడవు, చక్రహస్తం= చక్రహస్తుడవు అగు, త్వాం=నిన్ను, ద్రష్టుం=గాంచుటకు, ఇచ్ఛామి= కోరుచున్నాను, తథా ఏవ=అటులనే, సహస్రబాహో= సహస్ర బాహువులు గలవాడా, చతుర్భుజేన= నాలుగు భుజములుగల, తేన = ఆ, రూపేణ ఏవ= రూపముతోనే, భవ= ఉండుము.

కిరీటమును, గదను, శంఖచక్రములను ధరించిన నీ రూపమును చూడగోరుచున్నాను. ఓ సహస్రబాహూ! విశ్వమూర్తి ! నీ చతుర్భుజరూపమును నాకు చూపుము.

శ్రీ భగవాన్ ఉవాచ

47 మయా ప్రసన్నేన తవార్జునేదం రూపం పరం దర్శితమాత్మయోగాత్ ।

తేజోమయం విశ్వమనంతమాద్యం యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥

మయా-ప్రసన్నేన-తవ-అర్జున- ఇదం-రూపం-పరం-దర్శితం- ఆత్మయోగాత్

తేజోమయం-విశ్వం-అనంతం- ఆద్యం-యత్-మే-త్వదన్యేన-న-దృష్టపూర్వం

అర్జున=అర్జునా, మే=నాయొక్క, యత్ = ఏ, తేజోమయం=తేజోమయమును, విశ్వం= విశ్వము, అనంతం= అనంతమైనదియు, ఆద్యం= ఆదియైనదియు, త్వత్=నీకంటెను, అన్యేన= ఇతరునిచేత, న దృష్టపూర్వం= ఇంతవరకు చూడబడనిదియు, పరం=పరమైనది యునగు, ఇదం= ఈ, రూపం= రూపమును, తవ=నీకు, ప్రసన్నేన= ప్రసన్నుడనైన, మయా=నాచేత, ఆత్మయోగాత్= ఆత్మయోగమువలన, దర్శితం= చూపబడినది.

శ్రీ భగవానుడు పలికెను - ఓ అర్జునా ! నీపైగల అనుగ్రహమున నా యోగశక్తి ప్రభావముతో నీకు నా విరాట్ - రూపమును ప్రదర్శించితిని. అది మిక్కిలి తేజోమయమైనది. అనంతమైనది, ఆద్యమైనది. దీనిని నీవు తప్ప ఇంతకు ముందు మఱి యెవ్వరును దర్శించలేదు.

48 న వేదయజ్ఞాధ్యయనైర్న దానైః

న చ క్రియాభిర్న తపోభిరుగ్రైః ।

ఏవం రూపః శక్య అహం నృలోకే

ద్రష్టుం త్వదన్యేన కురుప్రవీర ॥

న-వేదయజ్ఞాధ్వయనైః-దానైః-న-చ-క్రియాభిః-న-తపోభిః- ఉగ్రైః

ఏవం-రూపః-శక్యః-అహం-నృలోకే-ద్రష్టుం-త్వదన్యేన- కురుప్రవీర

కురుప్రవీర=అర్జునా, ఏవం రూపః= ఇటువంటి రూపము, అహం=నేను, నృలోకే= మనుష్య లోకమునందు, త్వదన్యేన= నీవుగాక ఇతరునిచేత, వేదయజ్ఞాధ్యయనైః= వేదాధ్యయనము చేతను, యజ్ఞములచేతను, దానైః=దానములచేతను, న=కాను,

క్రియాభిః చ= కర్మలచేతను, న=కాను, ఉగ్రైః= తీవ్రమైన, తపోభిః= తపస్సుల చేతను, ద్రష్టుం= చూచుటకు, న శక్యః = సాధ్యమైన వాడను గాను.

ఓ అర్జునా! వేదాధ్యయనములచేగాని, యజ్ఞాచరణములచే గాని, దానములచేగాని, తీవ్రతపశ్చర్యలచేగాని, తదితర పుణ్య కర్మలచేగాని ఈ మానవలోకమున నా ఈ విశ్వరూపమును నీకు దప్ప మఱియొవ్వరికిని చూడశక్యము గాదు.

49 మా తే వ్యథా మా చ విమూఢభావో

దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।

వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం

తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥

మా-తే-వ్యథా-మా-చ-విమూఢభావః-దృష్ట్వా-రూపం-ఘోరం- ఈదృక్- మమ- ఇదం

వ్యపేతభీః-ప్రీతమనాః-పునః-త్వం-తత్- ఏవ- మే-రూపం- ఇదం- ప్రపశ్య

ఈదృక్= ఇట్టి, ఘోరం= భయంకరమైన, మమ=నాయొక్క, ఇదం= ఈ, రూపం= రూపమును, దృష్ట్వా= చూచి, తే=నీకు, వ్యథా=భయము, మా=వలదు, విమూఢభావః చ= చిత్తసంక్షోభమున్ను, మా=వలదు, త్వం=నీవు, వ్యపేతభీః=భయము పోయినవాడవు, ప్రీతమనాః= తృప్తి చెందినవాడవై, మే=నాయొక్క, తదేవ= ఆ పూర్వపు, ఇదం= ఈ, రూపం= రూపమును, పునః=మరల, ప్రపశ్య= దర్శించుము.

ఈ విధమైన నా ఈ భయంకరరూపమును చూచి, నీవు ఎట్టి వ్యథకును, మోహమునకును గురికావలదు. భయమును వీడి ప్రసన్నచిత్తుడవై శంఖచక్ర గదాపద్మములతో విలసిల్లుచున్న నా చతుర్భుజరూపమును మరల దర్శించుము.

సంజయ ఉవాచ

50 ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా

స్వకం రూపం దర్శయామాస భూయః ।

ఆశ్వాసయామాస చ భీతమేనం

భూత్వా పునః సౌమ్యవపుర్మహాత్మా ॥

ఇతి-అర్జునం-వాసుదేవః-తథా- ఉక్త్వా-స్వకం-రూపం-దర్శయామాస -భూయః

ఆశ్వాసయామాస-చ-భీతం- ఏనం-భూత్వా-పునః-సౌమ్యవపుః- మహాత్మా

మహాత్మా=మహాత్ముడైన, వాసుదేవః= శ్రీకృష్ణుడు, ఇతి= ఇటుల, అర్జునం= అర్జునుని గురించి, ఉక్త్వా= పలికి, తథా=అలాగుననే, స్వకం= తనదైన, రూపం=రూపమును, భూయః=మరల, దర్శయామాస=చూపెను, పునః=మరల, సౌమ్యవపుః=సౌమ్యస్వరూపుడు, భూత్వా=అయి, భీతం= భయపడిన, ఏనం=అర్జునుని, అశ్వాసయామాస చ= ఓదార్చెను.

సంజయుడు పలికెను - వాసుదేవుడు ఈ విధముగా పలికి, అర్జునునకు తన చతుర్భుజరూపమున దర్శనమిచ్చెను. అనంతరము శ్రీకృష్ణపరమాత్మ సౌమ్యమూర్తియైన తన కృష్ణరూపమును స్వీకరించి, భయపడుచున్న అర్జునుని ఓదార్చెను.

అర్జున ఉవాచ

51 దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।

ఇదానీమస్మి సంవృత్తః సచేతాః ప్రకృతిం గతః ॥

దృష్ట్వా- ఇదం-మానుషం-రూపం-తవ-సౌమ్యం-జనార్ధన

ఇదానీం-అస్మి-సంవృత్తః-సచేతాః-ప్రకృతిం-గతః

జనార్దన= కృష్ణా, తవ=నీయొక్క, ఇదం= ఈ, మానుషం= మనుజసహజమైన, సౌమ్యం= ప్రసన్నమైన, రూపం= రూపమును, దృష్ట్వా= దర్శించి, ఇదానీం= ఇప్పుడు, సచేతాః= ప్రసన్న చిత్తము గలవాడను, ప్రకృతిం= స్వభావమును, గతః= పొందినవాడను, సంవృత్తః అస్మి= అయితిని.

అర్జునుడు పలికెను - ఓ జనార్ధనా ! మీ అతిసౌమ్యమైన మానవాకృతిని (శ్యామసుందరరూపమును) చూచి, ఇప్పుడు నా మనస్సు కుదుటబడినది. నేను నా స్వాభావిక ప్రసన్నతను పొందితిని.

శ్రీ భగవాన్ ఉవాచ

52 సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।

దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥

సుదుర్దర్శం- ఇదం-రూపం-దృష్టవాన్-అపి-యత్-మమ

దేవాః-అపి-అస్య-రూపస్య-నిత్యం-దర్శన కాంక్షిణః

మమ=నాయొక్క, యత్ = ఏదయితే, ఇదం = ఈ, సుదుర్దర్శం= చూడదుర్లభమైన, రూపం= రూపమును, దృష్టవాన్ = చూచినవాడవు, అసి= అయితివో, దేవాః అపి= దేవతలును, నిత్యం= ఎల్లప్పుడు, అస్య= ఈ, రూపస్య= రూపముయొక్క, దర్శనకాంక్షిణః= దర్శనమును కోరువారు.

శ్రీ భగవానుడు పలికెను - నీవు చూచిన నా ఈ చతుర్భుజరూపము యొక్క దర్శనభాగ్యము అన్యులకు అత్యంతదుర్లభము. దేవతలుసైతము ఈ రూపమును దర్శింపగోరుచుందురు.

53 నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।

శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥

న-అహం-వేదైః-న-తపసా-న-దానేన-న-చ- ఇజ్యయా

శక్యః- ఏవంవిధః- ద్రష్టుం-దృష్టవాన్- అసి-మాం-యథా

మాం=నన్ను, యథా= ఏవిధముగా, దృష్టవాన్=చూచినవాడవు, అసి=అయితివో, ఏవం విధః= ఇట్టి స్వరూపముగల, అహం=నేను, వేదైః= వేదములచేతను, తపసా= తపస్సుచేతను, ద్రష్టుం=దర్శించుటకు, న శక్యః= శక్యుడనుగాను, దానేన= దానముచేతను, ఇజ్యయా చ= యజ్ఞము చేతను, న=కాను.

నీవు గాంచిన నా రూపమును దర్శించుటకు వేదపఠనములచేగాని, తపశ్చర్యలచేగాని, దానములచేగాని, యజ్ఞకర్మలచేగాని, దర్శింప శక్యముగాదు.

54 భక్త్యా త్వనన్యయా శక్యః అహమేవంవిధోఽర్జున ।

జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ॥

భక్త్యా-తు-అనన్యయా-శక్యః-అహం- ఏవం-విధః-అర్జున

జ్ఞాతుం- ద్రష్టుం-చ-తత్త్వేన-ప్రవేష్టుం-చ-పరంతప

పరంతప=అర్జునా, ఏవం విధః= ఇట్టి విశ్వరూపుడనైన, అహం=నేను, అనన్యయా= అనన్యమైన, భక్త్యా తు= భక్తిచేతనే, తత్త్వేన= యథార్థముగ, జ్ఞాతుం= తెలిసికొనుటకు, ద్రష్టుం చ= చూచుటకును, ప్రవేష్టుం చ = ప్రవేశించుటకును, శక్యః= శక్యుడను, అర్జున=అర్జునా.

కాని ఓ పరంతపా ! అర్జునా! ఇట్టి నా రూపమును ప్రత్యక్షముగా చూచుటకును, తత్త్వజ్ఞానమును పొందుటకును, అందు ప్రవేశించుటకును కేవలము అనన్యభక్తి యే సాధనము.

55 మత్కర్మకృత్ మత్పరమో మద్భక్తః సంగవర్జితః ।

నిర్వైరః సర్వభూతేషు యస్స మామేతి పాండవ ॥

మత్కర్మకృత్-మత్పరమః-మద్భక్తః-సంగవర్జితః

నిర్వైరః-సర్వభూతేషు-యః-సః-మాం- ఏతి-పాండవ

పాండవ=అర్జునా, మత్కర్మకృత్=నా కొరకు కర్మలు చేయువాడు, మత్పరమః= నాయందాసక్తి గలవాడు, మద్భక్తః= నాయందే భక్తి గలవాడు, సంగవర్జితః= సంగమును విడిచినవాడు, సర్వభూతేషు= సమస్త భూతము లందును, నిర్వైరః= వైరము లేనివాడును, యః= ఎవడో, సః=వాడు, మాం=నన్ను, ఏతి= పొందుచున్నాడు.

అర్జునా! కర్తవ్యకర్మలను అన్నింటిని నాకే అర్పించు వాడును, మత్పరాయణుడును, నాయందు భక్తిశ్రద్ధలు గలవాడును, ప్రాపంచిక విషయములయందు ఆసక్తిలేని వాడును, ఏ ప్రాణియందును ఏమాత్రము వైరభావము లేనివాడును ఐన పరమ భక్తుడు మాత్రమే నన్ను పొందుచున్నాడు.

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు

బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

శ్రీకృష్ణార్జునసంవాదే విశ్వరూపసందర్శనయోగోనామ

ఏకాదశోఽధ్యాయః ॥